01ATP20F_01ATP20F.qxd 20-08-2024 PM 11:03 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 21 ఆగష్టు 2024 పేజీలు : 04

ఎందుకొచ్చినట్లు..ఏమి చేసినట్లు..!

- అతీగతీ లేని ఆర్డీవో ఆదేశాలు
- గుణపాఠం నేర్పని డీఈవో పాఠాలు

రెండు నెలల కిందట కేజీబీవీని సందర్శించిన ఆర్డీవో శ్రీనివాసులురెడ్డి

యాడికి(తాడిపత్రి), ఆగస్టు20, ప్రభాతవార్త

జిల్లా స్థాయి ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించినా, పరిశీలించినా ఎంతో కొంత ప్రయోజనం ఉంటుందని స్థానిక ప్రజలు, అధికారులు ఆశించడం సర్వ సాధారణం. ఏదైనా సంఘటన జరిగినప్పుడు జిల్లా అధికారులు దానిపై విచారణకు వచ్చినప్పుడు తప్పులు చేసిన వారిలో పశ్చాత్తాపం, వృత్తి పరమైన భయం ఉండటం కూడా సహజం. అలాగే సమస్యలతో విలవిలలాడుతున్న విద్యార్థులకు ఉన్నతాధికారుల సందర్శనతో పరిష్కారం లభించనుందనే ఆశ కలగడం కూడా అంతే సహజం. కానీ యాడికి మండలంలో ఇద్దరు ఉన్నతాధికారులు రెండు సమస్యల మీద క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పటికీ అవి రెండూ ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లు పడి ఉండటం విశేషం.

ఃజూన్ 22వ తేదీన గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసరెడ్డి స్థానిక డిప్యూటీ తహసిల్దార్ బాలమ్మ, విద్యాధికారులు కాశప్ప, ధనలక్ష్మిలతో కలసి స్థానిక కేజీబీవీని సందర్శించారు. మురుగు వాసన భరించలేక ముక్కుమూసుకొని కాలం వెళ్లదీస్తున్న విద్యార్థుల్లో ఆర్డీవో రాకతో ఆశలు చిగురించాయి. మురుగు ముందుకు కదలక పాఠశాల ఆవరణంలో నెలల తరబడి తిష్టవేసిందని, విద్యార్థులు దుర్వాసన భరించలేకున్నారని ఉపాధ్యాయులు ఆయన దృష్టికి తీసుకొనిపోయారు. మరుగుదొడ్లలో నీరు ముందుకు పోలేక వెనక్కు వస్తున్నాయని, చాలా మరుగుదొడ్లు చిద్రమయ్యాయని, విద్యుత్తు సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడుతోందని కూడా ఆర్డీవోకు వివరించారు.ప్రస్తుతం రక్షిత నీరు అందుబాటులో లేక బోరునీటినే తాగుతున్నారు. ఈ సమస్యలు అన్నింటినీ సావధానంగా విన్న ఆర్డీవో అన్ని సమస్యలను సాధ్యమైనంత త్వరలోనే పరిష్కరిస్తానని చెప్పి వెళ్లారు. ఆర్డీవో వచ్చి వెళ్లి రెండు నెలలు అవుతున్నా ఈ సమస్యలకు వేటికీ ఇంతవరకు ఎటువంటి పరిష్కారం లభించకపోవడం గమనార్హం.

ఃస్థానిక ఆదర్శ పాఠశాలలో అధ్యాపకుల మధ్య గొడవలు, కట్టుతప్పిన క్రమశిక్షణ, పరిసరాల్లో తిష్టవేసిన సమస్యలపై పత్రికల్లో కథనాలు రావడంతో జులై 12న డీఈవో వరలక్ష్మి పాఠశాలను సందర్శించారు. మండల విద్యాధికారులు కాశప్ప, ధనలక్ష్మిల సమక్షంలో జరిగిన ఆమె విచారణలో అధ్యాపకుల మధ్య సమన్వయం లేదని,గొడవలు వాస్తవమేనని, ప్రధానాచార్యులకు అధ్యాపకుల మీద నియంత్రణ లేదని బహిర్గతమైంది. కట్టుతప్పిన క్రమశిక్షణపైనా, పాఠశాల స్థితిగతులపైనా ఎస్ఎంసీ చైర్మన్ కేశవతో పాటు పలువురు తల్లిదండ్రులు కూడా డీఈఓకు ఫిర్యాదు చేయడం విశేషం. వీటన్నింటిపై విచారించిన డీఈవో అధ్యాపకులను కఠినంగా హెచ్చరించడమే గాక నివేదికను ఆర్జేడీకి పంపినట్లు తెలుస్తోంది. అయితే ఇంతవరకు ఎలాంటి క్రమశిక్షణ చర్యలు చేపట్టకపోవడం, మరి కొద్ది రోజులకే ఇద్దరు అధ్యాపకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడం, స్థానికంగా ఉన్న ఓ అధ్యాపకుడు పాఠశాల నిర్వహణ సమయంలోనే తరచూ యాడికిలోనే సంచరిస్తుండటం విమర్శలకు దారితీస్తోంది. ఇటీవల పాఠశాల స్థితిగతులను పరిశీలించడానికి వెళ్లిన ఓ విద్యాధికారి ఓ అధ్యాపకుని బోధనా తీరును చరవాణిలో చిత్రీకరించే ప్రయత్నం చేయడం, సదరు అధ్యాపకుడు, విద్యాధికారి మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఇద్దరు ఉన్నతాధికారులు వచ్చి వెళ్లినా రెండు విద్యాలయాల్లోని సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడం పట్ల మండల వ్యాప్తంగా చర్చ సాగుతోంది.

నెల రోజుల కిందట ఆదర్శపాఠశాలలో విచారణకు వచ్చిన డీఈవో వరలక్ష్మి

తాడిపత్రిలో మళ్లీ బీభత్సం

ఉద్రిక్తతకు దారితీసిన పెద్దారెడ్డి ప్రవేశం
తెదేపా నేతల దాడితో ప్రాణాపాయ స్థితిలో వైకాపా కార్యకర్త
కందిగోపుల మురళి ఇంటి వద్ద ధ్వంసమైన కార్లు, గన్నులు చేతిలో పట్టుకొని నిల్చున్న కందిగోపుల మురళి, దాడిలో తీవ్రంగా గాయపడిన అడ్డు రఫి

తాడిపత్రి, ఆగస్టు 20, ప్రభాతవార్త

తాడిపత్రిలో మరోసారి మంగళవారం భయానక వాతావరణం నెలకొంది. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తన స్వగ్రామం తిమ్మంపల్లి నుంచి తాడిపత్రికి బయలు దేరడంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఆయనను పోలీసులు ఎ. కొండాపురం వద్ద అడ్డగించి నప్పటికీ తాడిపత్రి వైపు చొచ్చుకొని రావడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద తెదేపా శ్రేణులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అక్కడే ఉన్న పట్టణ వైకాపా కార్యకర్త అడ్డు రఫిపై తెదేపా నాయకులు దాడికి దిగారు. మట్టిపెళ్లలతో దాడిచేయడంతో రఫి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. వెంటనే అతనిని అనంతపురానికి తరలించారు. పెద్దారెడ్డి తన స్వగృహంలోకి ప్రవేశించిన తర్వాత తెదేపా కార్యకర్తలు అటువైపు వెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. ఇంతలో పెద్దారెడ్డి ఇంటివైపు వస్తున్న వైకాపా నాయకుడు కందిగోపుల మురళి వీరి కంట పడటంతో ఆయన వైపు దూసుకు వచ్చారు. సమీపంలోని మురళి ఇంటిపైకి దూసుకొచ్చిన తెదేపా నాయకులు, కార్యకర్తలు ఇంటి ముంగిట ఉన్న వాహనాలను ధ్వంసం చేశారు. ఇంటిలోకి ప్రవేశించి ఫర్నీచర్‌ను ధ్వంసం చేసి, కర్టన్‌లను దహనం చేశారు. పోలీసులు రంగప్రవేశం చేయడంతో దాడికిపాల్పడిన వారు పరారయ్యారు. పరిస్థితి అదుపు తప్పడంతో తనకు రక్షణగా ఉన్న గన్నులు తీసుకొని బయటికి వచ్చిన కందిగోపుల మురళి ఓ పాత్రికేయునిపై పరుష పదజాలంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి విషమించడంతో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు తాడిపత్రి నుంచి వెలుపలికి పించారు. పెద్ద ఎత్తున పోలీసులు మొహరించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చినట్లైంది.

ఇంటిలోకి ప్రవేశిస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి

కందిగోపుల ఇంటిలో చెలరేగుతున్న మంటలు

నూతన పారిశ్రామిక విధానంపై ప్రత్యేక దృష్టి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 20 ప్రభాతవార్త

పరిశ్రమల ఏర్పాటుకు అనంతపురం జిల్లా ఎంతో అనువైన ప్రాంతమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ప్రత్యేక జిల్లా పరిశ్రమలు ఎగుమతులు ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రతిపాదిత 2024-29 ఏపి పారిశ్రామిక అభివృద్ధి విధానం ముసాయిదాలో పొందుపరచాల్సిన అంశాలను పారిశ్రామికవేత్తలకు జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సమావేశానికి హాజరైన పరిశ్రమల ప్రతినిధులను పారిశ్రామిక విధానం 2024-29లో పొందుపరచాల్సిన అంశాలను తెలియచేయాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు భూమి లభ్యం లేదనేది అపోహేనని పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి భూమి అందుబాటులో వుందన్నారు. కొత్త పరిశ్రమల ఏర్పాటు, విస్తరణకు ముందుకు వచ్చే పరిశ్రామికవేత్తలకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం అన్ని విధాలా

మిగతా 4 లో...

హాజరైన అధికారులు

రాజీనామా ఆమోదించిన కౌన్సిల్

హిందూపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త

స్థానిక మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ తన పదవికి ఇటీవల రాజీనామా చేయగా ఈ అంశంపై మంగళవారం ప్రత్యేక మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి ఏర్పాటు చేశారు. మొత్తం 38 మంది మున్సిపల్ కౌన్సిలర్లకు గాను 18 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీకి చెందిన 6 మంది కౌన్సిలర్లతో పాటు టిడిపిలో చేరిన వైసిపి కౌన్సిలర్లు సమావేశానికి హాజరయ్యారు. చైర్‌పర్సన్ రాజీనామాను ఆమోదిస్తున్నట్లు వారు తెలపడంతో సమావేశం ముగిసింది. మిగిలిన 20 మంది కౌన్సిలర్లు హాజరు కాలేదు. నిబంధనల మేరకు మున్సిపల్‌కౌన్సిల్ ఆమోదించిన రాజీనామా అంశాన్ని రాజధానిలోని మున్సిపల్ డిఎంఎకు పంపుతామని కమీషనర్ తెలిపారు. పది రోజుల్లో నూతన చైర్మన్ ఏర్పాటు ప్రక్రియ పూర్తయ్యే అవకాశం వుందని అధికార వర్గాలు తెలిపాయి. కాగా ఇంద్రజ మాట్లాడుతూ మూడున్నర ఏళ్ల తన చైర్‌పర్సన్ పదవికాలంలో వార్డుల అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు.

నూతన ఎస్పీ జగదీష్‌ని కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

- జిల్లా కేంద్రంలో ప్రశాంతతే ముఖ్యమన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా నూతన ఎస్పీ పి.జగదీష్‌తో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మర్యాదపూర్వకంగా బేటి అయ్యారు. సోమవారం ఎస్పీ జగదీష్ బాధ్యతలు తీసుకోగా.. మంగళవారం రోజు ఎమ్మెల్యే దగ్గుపాటి జిల్లా పోలీస్ కార్యాలయానికి వెళ్లి కలిశారు. అర్బన్ నియోజకవర్గంలోని పలు అంశాల గురించి ఇరువురు చర్చించారు. శాంతి భద్రతల విషయంలో తమ సహకారం పూర్తిగా ఉంటుందని ఈ సందర్భంగా ఎస్పీతో ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఎక్కడా తమ జోక్యం ఉండదని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రం కావున, ప్రశాంతతే తమకు ముఖ్యమని వివరించారు. పార్టీ పేరు, నా పేరు చెప్పి ఎవరైనా ఒత్తిళ్లు చేసినా, తగిన చర్యలు తీసుకోవచ్చన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పిన విధంగా ప్రజలకు సుపరిపాలన అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

నిత్యం అప్రమత్తగా ఉండండి..

- అక్రమ మద్యం, గుట్కా, మట్కాలపై ప్రత్యేక నిఘా వేయండి
- జిల్లా స్పెషల్ బ్రాంచి అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్పీ ప్రత్యేక సమావేశం

మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ పి.జగదీష్, కార్యక్రమానికి హాజరైన పోలీసు అధికారులు

అనంతపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి

నిత్యం అప్రమత్తంగా ఉంటూ అక్రమ మద్యం, మట్కా, గాంబ్లింగ్, గుట్కాలపై ప్రత్యేక నిఘా వేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. జిల్లా స్పెషల్ బ్రాంచ్ అధికారులు, సిబ్బందితో ఆయన స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సమావేశమయ్యారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పనితీరుపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. మట్కా, పేకాట, నిషేదిత గుట్కా పదార్థాల విక్రయాలు/అక్రమ రవాణాలపై ప్రత్యేక దృష్టిసారించి ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలన్నారు. జిల్లాలో ఫ్యాక్చర్, శాంతి భద్రతలు సమస్యలు తలెత్తకుండా అప్రమత ంగా సహకరించాలన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచి సిఐ ధరణి కిశోర్, జిల్లా వ్యాప్తంగా ఉన్న సెబ్ హెడ్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

తెగిపోయిన రోడ్లు కల్వర్టులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం

- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

తెగిపోయిన రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

శెట్టూరు, ఆగస్టు 20 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో గ్రామాల మధ్య గత ప్రభుత్వంలో అసంపూర్తిగా వదిలేసిన కల్వర్టులు తెగిపోయి గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించాయని, అధికారులు ఇంకా భ్రమలో ఉన్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. శెట్టూరు మండలం అడవి గొల్లపల్లి, పాలవెంకటాపురం గ్రామల మధ్య కొట్టుకుపోయిన దారిని, అనుంపల్లి గ్రామాల మధ్య అర్ధాంతరంగా ఆగిన క ల్వర్టు వద్ద పక్కన వేసిన దారి పూర్తిగా కొట్టుకుపోయిన దారులను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉదయం అనుంపల్లి గ్రామ పాఠశాల విద్యార్థులు ఫోన్ చేయగా పరిశీలించేందుకు వచ్చానని, ఇక్కడ చూస్తే కొంత మంది రైతులకు చెందిన మామిడి చెట్లు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయని, తెగిపోయిన రోడ్డు దగ్గర నుంచే జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి వెంటనే రహదారుల మరమ్మత్తులు చేయించాలని కోరగా ఎస్సీని పంపి ఎక్కడ ఇబ్బందులు ఉంటే అక్కడ త్వరగా మరమ్మత్తులు చేయిస్తామని హామీ ఇచ్చారు. కణంపల్లి చెరువు నుంచి మరువ పారుతున్నందుకు గ్రామస్తులు మొదటిసారి ఎమ్మెల్యే హోదాలో తమ గ్రామానికి విచ్చేసిన అమిలినేని సురేంద్రబాబుకి ఘన స్వాగతం పలకడమే కాకుండా చెరువులో ఘనంగా గంగపూజ కార్యక్రమం ఎమ్మెల్యే చేతులు మీదుగా జరిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ టిఆర్ తిప్పేస్వామి, మాజీ జడ్పిటిసి గురు ప్రసాద్, ఎంపిటిసి లింగప్ప, మాజీ సర్పంచు ప్రభాకర్‌రెడ్డి, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వక్క మార్కెట్‌కు స్థల పరిశీలన చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్

మార్కెట్ స్థలం పరిశీలిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్

అమరాపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త

అమరాపురం మండలంలో వక్క మార్కెట్ ఏర్పాటు చేయడానికి సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ మంగళవారం స్థల పరిశీలన చేశారు. అమరాపురంలో వక్క మార్కెట్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని ప్రజావేదిక ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇవ్వడం ద్వారా స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మడకశిర టిడిపి ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామిల కృషితో స్థల పరిశీలన చేపట్టారు.

మండలంలోని ఉడుగూరు గ్రామ సమీపంలో వున్న 318 సర్వేనెంబర్‌లో వున్న 25.67 ఎకరాల భూమిలో వక్క మార్కెట్, ప్రాసెసింగ్ సెంటర్ కోసం పది ఎకరాల భూమిని సేకరించడానికి జాయింట్ కలెక్టర్ స్థల పరిశీలన చేశారు. అదేవి ధంగా హలుకూరు గ్రామ సమీపంలో వున్న 65 సర్వ నెంబర్‌లో 8.76 ఎకరాల భూమిని కూడా పరిశీలించారు. ఈ భూమికి రోడ్డు సౌకర్యం విష యమై ఆరా తీశారు. పట్టా భూములు కలిగిన రైతుల పొలాల ద్వారా రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేసుకోవాల్సి వుందని అధికారులు తెలియచేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మార్కెట్‌యార్డు ఏర్పాటు చేయడానికి స్థలం ఎంత కావాలని సంబంధిత మడకశిర మార్కెట్‌యార్డు సెక్రటరీ నాగేంద్రకుమార్‌ను ప్రశ్నించగా దాదాపు 10 ఎకరాల స్థలం కావాల్సి వుంటుందని ఆయన జాయింట్ కలెక్టర్‌కు తెలియచేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రికార్డుల పరంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా తగు జాగ్రత్తలు తీసు కోవాలని రెవెన్యూ అధికారు లను ఆదేశిం చారు. అవ ఽరాపు రం పట్టణానికి చెందిన ముబీ నాభీ తానుకొన్న భూమికి పట్టా దారు పాసుపు స్తకం కోసం దర ఖాస్తు చేసుకుంటే అధికా రులు తిరస్కరిం చడంతో జాయింట్ కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవడంతో ఆ భూమి కూడా పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మారు తి ప్రకాష్, ఆర్ఐ గిరియప్ప, మండల సర్వేయర్ పద్మ, విఆర్ ఒలు కేశవప్ర్ సాద్, అమ్మాజమ్మ, గ్రామ సర్వేయర్లు నాగార్జున, మంజు, రమేష్, నవీన్, స్థానిక టిడిపి పంచాయతీ కన్వీనర్ చ న్నబసప్ప, మాజీ సర్పంచు ప్రకాష్, పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్య క్ష లు మద్ద నకుంట రఘు, మద్దనకుంట యంజారప్ప, హలుకూరు నాగరా జు, సప్లయ ర్ రఘు, శ్రీనివాస్, సురేంద్ర, నాగభూషణం, జయరామప్ప, వివేక్, డీలర్ హేమంతరాజు, రామన్న, బసవరాజు, తదితరులు పాల్గొన్నారు.

25వ తేదీన నుండి ఉచిత డిఎస్సీ శిక్షణ ప్రారంభం

విలేకర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, ఆగస్టు 20 ప్రభాతవార్త:

ఈ నెల 25వ తేదీ నుండి ఉచిత డిఎస్సీ శిక్షణ ప్రారంభిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.

రాష్ట్రం ఏన్డీఏ కూటమి నారాచంద్రబాబునాయుడు నాయకత్వంలో ఏర్పాటైన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒకటొక్కటిగా నెరవేర్చే క్రమంలో ముఖ్యమంత్రి తొలి సంతకం చేసిన మెగా డిఎస్సీ ద్వారా 16వేల పైచిలుకు పోస్టులు రాష్ట్రంలో భర్తీ కాబోతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రాయదుర్గం నియోజకవర్గంలో డిఎస్సీ అభ్యర్థులు ఎక్కువ మంది ఉపాధ్యాయ, ఉద్యోగాలకు అర్హత సాధించాలనేది అందరి ఆకాంక్ష అన్నారు. రాయదుర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతమని, నిరుపేదలు ఎక్కువ ప్రాంతమని, పేద కుటుంబాల నుండి వచ్చిన వారు చదువుకోసం చాలా కష్టనష్టాలను ఎదుర్కొన్నారని, అలాంటి కుటుంబాల నుండి వచ్చినవారు ఎక్కువ మంది ఉద్యోగాలను సంపాదించుకోగలిగితే ఆ కుటుంబాలు ఎంతో భరోసా కలిభిస్తుందన్నారు. కావున చాలా మంది సొంతగా సుదూర ప్రాంతాలకు వెళ్లి ఖరీదైన కోచింగ్ తీసుకోవడం కష్టసాధ్యమని, టెట్‌గానీ, డిఎస్సీ గానీ, ఈ కోచింగ్‌లో నైపుణ్యం ఉన్న అధ్యాపకులను రాయదుర్గంకు రప్పించి ఇక్కడే అందరికి శిక్షణ ఇప్పించాలనేదే మా ఆలోచనన్నారు. అందులో బాగంగానే డిఎస్సీ అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. ఆ ప్రకటనను చూసిన తర్వాత చాలా మంది శిక్షణ పొందుతామని దరఖాస్తులు సమర్పించారన్నారు. ఈ శిక్షణ రాయదుర్గం నియోజకవర్గంలోని డిఎస్సీ అభ్యర్థులకు మాత్రమే పరిమితం చేశామని, ఈ నియోజకవర్గానికి సంబందించిన 353మంది అభ్యర్థులకు శిక్షన పొందడానికి ఇప్పటికే దరఖాస్తులు అందించారన్నారు.

ఇందులో రాయదుర్గం పట్టణం నుండి 177మంది, రాయదుర్గం రూరల్ మండలం నుండి 54, కణేకల్లు మండలం నుండి 26, గుమ్మఘట్ట మండలం నుండి 56మంది, డి.హీరేహాళ్ నుండి 29మంది, బొమ్మనహాళ్ నుండి 13మంది మొత్తం 353మంది దరఖాస్తులు చేసుకున్నారన్నారు. వీరితో పాటు 150మంది వచ్చిన శిక్షణ అందించాలని అనుకున్నామన్నారు. ఈ నెల 25వ తేదీ ఉదయం 10గంటలకు ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. ఇందులో ముందుగా తెలుగు పాఠ్యామాసాలను బోదించే అవనిగడ్డకు చెందిన హరీష్ చారీ వారం పాటు పాఠ్యామస్యాలు భోదిస్తారన్నారు. దాదాపు 12మంది ఈ శిక్షణలు అందిస్తారన్నారు. ఈ సదాకశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఎక్కువ మంది డిఎస్సీలో అర్హత సాధించి ఉపాధ్యాయులుగా ఎంపికైతే మాకు అంత ఆనందమన్నారు. టెట్టు ఆక్టోబర్ 3వ తేదీన పరీక్షలు ప్రారంభమైతాయన్నారు. ఎంతకాలమైన పూర్తిస్థాయిలో అందరికి శిక్షణ ఇచ్చి డిఎస్సీ పరీక్షలకు సిద్ధం చేయించడమే తమ లక్ష్యమన్నారు. కావున అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

02ATP27_02ATP27.qxd 20-08-2024 PM 10:14 Page 1

అంజన్నకు ప్రత్యేక పూజలు....

డి.హీరేహాళ్, ఆగస్టు 20 ప్రభాతవార్త:

ప్రత్యేక అలంకరణలో మురడి ఆంజినేయస్వామి

మండలంలోని మురడి గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజినే యస్వామి ఆలయంలో శ్రావణ మాసం మూడవ మంగళవారం కావడంతో భక్తులు స్వామివారిని దర్శించు కొంటూ నామస్మరణంతో మొక్కులు తీర్చుకున్నారు. శ్రావణమాసంలో ఆనవాయితీగా వస్తున్న మూడూ ఆంజినేయస్వామిల దర్శనంలో భాగంగా భక్తులు మురడి ఆంజినేయ స్వామిని దర్శించుకొని అనంతరం బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు ఆంజినేయస్వామిని దర్శించుకుని, గుంతకల్లు సమీపంలోని కసాపురం ఆంజినేయస్వామి దర్శనంకు వెళ్లారు. మురడిలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తన సిబ్బందితో బందోబస్తుఏర్పాటుచేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుం డా చర్యలుచేపట్టి ట్రాఫిక్‌ఇబ్బందులు నియంత్రించారు. శ్రావణ మంగళవారం పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయించి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. పూజల్లో భాగంగా అర్చకులు రామాంజినేయులు బృందం వేకువజామునే స్వామిరాని శుభ్రపరిచి ప్రత్యేకంగా అలంకరించి సుప్రభాత సేవతో స్వామివారికి పుష్పాభిషేకం, కుంకుమార్చన లాంటి పూజలు నిర్వహించి మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచారు. స్వామివారి ఆలంకరణ తదితర పూజా కార్యక్రమాలు ఈఓ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు నిర్వహించారు. మురడి ఆంజినేయస్వామి వారి దర్శనం కోసం జిల్లాలో పలు ప్రాంతాలతో పాటు సరిహద్దున ఉన్న కర్ణాటక ప్రాంతంలోని పలు ప్రదేశాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు.

ఘనంగా ప్రపంచ దోమల దినోత్సవం

దోమల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

రాయదుర్గం, ఆగస్టు 20 ప్రభాతవార్త:

ఆడెనాఫిలిస్ దోమల వలన మానవులకి మలేరి యా వ్యాధి వ్యాపిస్తుందనే విషయాన్ని కనుగొన్న సర్‌రోనా ల్డ్ రాస్ 1897 ఆగస్టు 20న కనుగొన్న సందర్భంగా ఆ రోజును గుర్తుచేసుకుంటూ ప్రతి సంవత్సరం ఆగస్టు 20వ తేదీన ప్రపం చ దోమల దినోత్సవం జరుపుకొంటున్నామని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్, హెల్త్ సూపర్‌వైజర్ శాంతకుమారిలు పేర్కొన్నా రు. మంగళవారం పట్టణంలోని 17వ వార్డులో కేరమ్మ జిల్లా ఏరియా, గుగ్గిరెట్టి ఏరియాల్లో దోమల ద్వారా వచ్చు వ్యాధులు అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడు వాపు వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ సరైన అవగాహనతోనే దోమ కాటు నుండి రక్షణ పొందవచ్చన్నారు. అనంతరం కాలనలోని ఇంటి పరిసరాలలో నీటి తొట్టెలలో ఉన్న లార్వాను గుర్తించి పారమేయించారు. అలాగే తొట్టెలకు పాత బట్టను కట్టి ఉంచడం వల్ల నీటి నిల్వలలో దోమలు గుడ్లు పెట్టకుండా కాపాడుకోవచ్చని సూచించారు. ఇంటి ముందుర ఉన్న నిల్వ గుంటలలో దోమ లార్వా పెరగకుండా వేస్ట్ అయిల్ కానీ, ఏదో ఒక ఆయిల్ కొద్దిగా వేయడం వల్ల నీటి మీద అది ఒక తెట్టు మాదిరి ఏర్పడి లార్వ పెరగకుండా చేస్తుందన్నారు. ఇంటి పరసరాలలో త్రాగి వదిలేసిన కొబ్బరి బోండాలు, పాతటైర్లు, ఖాళీ డబ్బాలు, రాతిరుబ్బరాలు, పనికిరాని ఏయిర్ కూలర్స్ ఉంచకుండా చూడవలెనని సూచించారు. డ్రెయిన్ లలో అడ్డుగా ఉన్న వాటిని తొలగించి నీరు నిల్వ ఉండకుండా నిరంతరం పారేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సెక్రెటరి ఓంకార్, హెల్త్ సెక్రటరి ప్రమీల, నళిని, శోభ, సరళ, సునీత, మమత, అరుణ, తులసి, ఆశాలు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రంధ్రంను మూసివేయించిన అధికారులు

డి.హీరేహాళ్, ఆగస్టు 20 ప్రభాతవార్త:

రంధ్రాన్ని మూసివేయిస్తున్న అధికారులు...

డి.హీరేహాళ్ మండల పరిధిలోని నాగలాపురం నుండి చెర్లోపల్లికి వెళ్ళే హెచ్చెల్సీ కాలువ లో చిన్న రంధ్రం పడటంతో దీనిని గమనించిన ఇరిగేషన్ సిబ్బంది మరియు రెవెన్యూ సిబ్బంది, గ్రామ పెద్దలు కలిసి ఆ రంధ్రంను మంగళవారం జేసిబి సహాయంతో మూసివేయించారు. ఈ సందర్భంగా ప్రస్తుతానికి ఎటువంటి ప్రాణ నష్టం కానీ, ఆస్తి నష్టం కానీ జరగలేదని, తదుపంరి చర్య నిమిత్తం పూర్తి నివేదికలను సమర్పిస్తామని అధికారులు తెలిపారు.

నిలిచిపోయిన గురుకుల పాఠశాల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి... ఏఐఎస్ఎఫ్

గుమ్మఘట్ట, ఆగస్టు 20 ప్రభాతవార్త:

గురుకుల పాఠశాల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు...

మండల పరిధిలోని గోనబావి గ్రామంలో నిలిచిపోయిన గురుకుల పాఠశాలను మంగళవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్, జిల్లా సహాయ కార్యదర్శి ఆంజినేయులు, జిల్లా ఉపాధ్యక్షులు వంశీలతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయదుర్గం ప్రాంతంలోని గోనబావిలో గత టిడిపి ప్రభుత్వంలో 2017లో మంజూరైన గురుకుల పాఠశాల అర్ధాంతరంగా నిర్మాణ పనులు నిలిచిపోయాయని తెలిపారు. గురుకుల పాఠశాల నిర్మాణం పూర్తి అయితే దాదాపు పేద, మధ్య తరగతికి చెందిన 1000మంది విద్యార్థులకు విద్యను అందిస్తూ హాస్టల్ సౌకర్యం కల్పించడానికి అవకాశం ఉందన్నారు. టిడిపి ప్రభుత్వంలో మంజూరైన గురుకుల పాఠశాల 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పనులను అర్ధాంతరంగా భవన నిర్మాణాన్ని ఆపివేశారని తెలిపారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం అయినా పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేసి గోనబావిలో అర్ధాంతంరంగా ఆగిపోయిన గురుకుల పాఠశాల నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాల పనులను వెంటనే ప్రారంభించకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పేద, మధ్య తరగతి విద్యార్థుల కోసం ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహయాదవ్, జిల్లా సహాయ కార్యదర్శి ఆంజినేయులు, వంశీ, సచిన్, కార్తీక్, యశ్వంత్, ఉమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లులు మంజూరు చేయండి

- ఎమ్మెల్యేకు విన్నవించిన హోంగార్డులు

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేస్తున్న హోంగార్డులు

స్థానిక హోంగార్డులు మాకు ఇల్లులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకు మంగళవారం వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాకు ఉద్యోగ భద్రత, ఉండటానికి ఇల్లులు, చాలి చాలని జీతాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మాకు న్యాయం చేయాలనీ కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు కళ్యాణదుర్గం హోంగార్డులు వినతిపత్రం సమర్పించారు. స ్పందించిన ఎమ్మెల్యే ఇల్లులు మంజూరు విషయంలో అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని, మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అనంతరం మహిళ హోంగార్డులు రాఖీ కట్టి స్వీట్ ఇవ్వడం జరిగింది.

చెరువుకు గండి గ్రామస్తులచే మరమ్మత్తులు

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 20 ప్రభాతవార్త,

గండిని పూడుస్తున్న దృశ్యం

మండంలోని యస్ కొండాపురం చెరువుకు సోమవారం కురిసిన వర్షానికి చెరువుకు నీరుచేరగా చెరువుకువున్న తూము దగ్గర గండిపడి నీరు వృధాగా వెళ్తున్న నీటిని సర్పంచ్ మల్లెల వనితామల్లికార్జున గ్రామస్తుల సహకారంతో గండికి ఇసుకబండ్ ఏర్పాటుచేసి వృధాగా వెళ్తున్న నీటిని గ్రామస్తుల సహకారంతో ఎరిగేషన్ అధికారులు గండిని పూడ్చారు.

ఈఓపిఆర్‌డి వెంకట్‌నాయుడును సన్మానించిన కార్యాలయ సిబ్బంది

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 20 ప్రభాతవార్త,

ఈఓఆర్‌డిని సన్మానిస్తున్న దృశ్యం

మండంలో ఈఓపిఆర్‌డి, డియల్‌పిఓ యఫ్ఏసిగా విధులు నిర్వహిస్తున్న వెంకట్‌నాయుడుకు స్వతంత్రదినోత్సవం రోజున ఉత్తమ అధికారి అవార్డును అర్థికశాకమంత్రి పయ్యావులకేశవ చేతులమీదుగా అవార్డును అందుకున్న ఈఓపిఆర్‌డీకి మంగళవారం ఎంపిడీఓ దాసానాయక్ కార్యలయ సిబ్బంది,పంఛాయితీ కార్యదర్శులు,ఉపాదిహామి సిబ్బంది దుస్సాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

హనకనహాళ్‌లో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు

పొంగి పొర్లుతున్న వంకలు, వాగులు...
మూడు రోజులుగా రాకపోకలు బంద్....

ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

పొంగుతున్న వాగులు, వంకలు...

కణేకల్లు, ఆగస్టు 20 ప్రభాతవార్త:

గత మూడు రోజులుగా కురుస్తున్నటువంటి వర్షాలకు కణేకల్లు మండల పరిధిలోని హనకనహాళ్ గ్రామానికి రాకపోకలు నిలిచిపోయి గ్రామస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారాయి అప్పుడు కూడా ఈ మూడు వంకల మెయిన్ రోడ్లకు ఉన్నటువంటి బ్రిడ్జిలు ఏవైతే ఉన్నాయో వాటి ప్రతిపాదన చాలా వరకు తీసుకెళ్లారు. గ్రామస్థులు ఇంతవరకు ఏ నాయకుడు గానీ, ఏ నాథుడు గానీ పట్టించుకోని పాపాన పోలేదు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చింది కానీ ఈ ప్రభుత్వంలో నైనా మా గ్రామాన్ని కాపాడాలని ఆ గ్రామస్థులు ఆవేదన వ్యక్త పరించారు. జిల్లా కలెక్టర్ ఒకసారీ గ్రామాన్ని సందర్శించి మా బాధలను కల్లారా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఎవరైనా ఏదైనా ప్రాణపాయ స్థితిలో ఉంటే ప్రాణం పోవాల్సిందే తప్పితే వాళ్లను కాపాడే పరిస్థితి లేదు. ఎందుకంటే ఇక్కడ బెలుగుప్ప దారికి ఒక వంక ఉంది, ఇక్కడ సొల్లాపురం దారికి రెండు వంకలు వస్తాయి.మధ్యలో హనకనహాళ్ గ్రామం ఉంది. ఎక్కడికి పోయేదానికి రహదారులు కూడా ప్రత్యేక దాదాపు 20సార్లు ఈ వంకలు వాగులు పారుతూ ఉంటాయి. వంకలు, వాగులు వచ్చినప్పుడల్లా ఈ ఊరికి రాకపోకలు స్థంబిస్తాయి.గతంలో కూడా వంకల ప్రవహిస్తున్న వలన చాలా మంది తమ ఆరోగ్యం సైతం పోగొట్టుకున్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా అదిగో చేస్తాం, ఇదిగో చేస్తాం అంటూ కాలయాపన చేస్తూ నెట్టుకు వచ్చారే తప్పా సమస్యను పరిష్కారం చేసిన నాయకులే లేరన్నారు. మంగళవారం జనసేన పార్టీ మండల కన్వీనర్ రవికుమార్, జనసేన సభ్యులతో కలిసి వాగులను, వంకలను పరిశీలించి తన ఆవేదన వ్యక్త పరిచారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి హనకనహాళ్ గ్రామాన్ని జలదిగ్బందం నుండి కాపాడి వంతెనలు ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్థులు కోరుతున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన క్రైస్థవ సోదరులు...

గుమ్మఘట్ట, ఆగస్టు 20 ప్రభాతవార్త:

ఎమ్మెల్యేతో సమస్యలను విన్నవిస్తున్న క్రైస్తవ సోదరులు

రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులను నియోజకవర్గం క్రైస్తవ ఫాస్టర్లు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే వద్ద క్రైస్తవ సోదరులు మాట్లాడుతూ ఐదు మండలాల్లో క్రైస్తవులకు అవసరతులు మరియు సంక్షేమ అభివృద్ధి గురించి వివరించారు. ఈ అంశాలన్నింటిని శాసన సభ్యులు విటికి స్పందించి రానున్న రోజుల్లో సహకారం అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.హీరేహాళ్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, రాయదుర్గం కన్వీనర్ కురుబ హనుమంతు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చిన్నకృష్ణయ్య, రాయదుర్గం తాలుకా పాస్టర్స్ అసోసియేషన్ కమిటి అధ్యక్షులు హరిక్రిష్ణ, ఉపాధ్యక్షులు వరప్రసాద్, సెక్రటరి బ్రదర్ పి.సతీష్‌దానియేలు, ట్రెజరర్ జాన్‌పాల్, హీరేహాళ్ మండల కన్వీనర్ డేవిడ్(దుర్గేష్), బొమ్మనహాళ్ పాల్, గుమ్మఘట్ట మండల సుందర్ రాజ్, రాయదుర్గం మండల కన్వీనర్ సురేష్, రాయదుర్గం అర్బన్ ఆనంద్, పాల్, బి.ఆనంద్, సైలాస్, ప్రభాకర్, ఇస్సాక్, మోషే, ప్రభుదాస్, మురడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

23న కాగడాల ర్యాలీ

హిందూపురం టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి

ఈ నెల 23వతేదీ శుక్రవారం సాయంత్రం 5 గంటలకు హిందూపురం పట్టణంలో కాగడాల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు గణేష్ ఉత్సవ కమిటీ, హిందూ సంఘాల ఐక్యవేదిక నిర్ణయం తీసుకుంది. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు, పశ్చిమబెంగాల్‌లో ట్రైనీ మహిళా డాక్టర్‌పై జరిగిన దారుణాన్ని నిరసిస్తూ పట్టణంలోని చిన్నమార్కెట్ కూడలి నుండి అంబేద్కర్ కూడలి వరకు కాగడాల ర్యాలీ నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి నాయకుడు రమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మేకల కాపరి దారుణ హత్య

హిందూపురం టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

మృతి చెందిన జయమ్మ

హిందూపురం రూరల్ మణుగూరు గ్రామ శివారులో సోమవారం మణుగూరు గ్రామానికి చెందిన మేకల కాపరి జయమ్మ (54) దారుణహత్యకు గురైంది. జయమ్మ ఎప్పటిలాగే ఇంటి నుండి సోమవారం 24 మేకలను తోలుకుని గ్రామ శివారులోని పొలాల్లోకి మేపడానికి వెళ్లింది. సాయంత్రం దాటినా జయమ్మ ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులకు అనుమానం వచ్చింది. దీంతో పరిసరాల్లో వెతికినప్పటికి ఆచూకి లభించలేదు. మరుసటి రోజు మంగళవారం ఉదయం సమీపంలోని పొలాల్లో ఆమె శవం కనిపించింది. పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటనా స్థలానికి హిందూపురం ఇన్‌చార్జ్ డిఎస్‌పి శ్రీనివాసులు, సిఐ ఆంజనేయులు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ జయమ్మ గొంతు నులిమి చంపేసి దుండగులు మేకలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని డిఎస్‌పి తెలిపారు.

20,116టెంకాలయలు కొట్టి మొక్కులు తీర్చుకున్న కాలవ భరత్....

రాయదుర్గం రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త:

మొక్కులు తీర్చుకుంటున్న కాలవ భరత్...

ఆంధ్ర సరిహద్దున ఉన్న కర్ణాటక రాష్ట్రంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన గౌర మసుద్రం మారెమ్మ అమ్మవారికి రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు, యువ నాయకులు కాలవ భరత్ మరియు టిడిపి సీనయర్ నాయకులు కేపిదొడ్డి నాగరాజులు 20,116టెంకాయలు కొట్టి అమ్మవారికి తన మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా ఆలయంలో ఉన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం గౌరసముద్రం గ్రామస్థులు కాలవ భరత్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు కురుబ రమేష్, కుషల్, బిసి సెల్ కార్యదర్శి బి.మూర్తి, డీలర్ శివ, తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి జయరాంరెడ్డి, యస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి అంజి, గుమ్మఘటన్న ఐటిడిపి మండల అధ్యక్షుడు రవిచంద్ర, మంజునాథ్, అలికన్న, వెంకటేశులు, శీనప్ప, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గాలికుంట వ్యాధి నివారణ టీకాలు వేసిన పశువైద్యాధికారి

బెలుగుప్ప, ఆగస్టు 20 ప్రభాతవార్త

టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి

బెలుగుప్ప మండల కేంద్రంలో పశువైద్య కార్యాలయంలో పశువులకు, పందులకు గాలికుంట వ్యాధి నివారణ టీకాలను మంగళవారం రోజు పశువైద్యాధికారి రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లికార్జునలు ప్రారంభించారు. ఆగస్టు 20 నుంచి సెప్టెంబర్ 18వ తేది వరకు ఈ నివారణ టీకాలు వేసుకోవచ్చని రైతులకు తెలియజేశారు. ప్రతి ఒక్క రైతు 4 నెలలుగల పశువులకు ఈ టీకాలను వేయించాలని తెలిపారు. పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటలను పరిశీలించిన అధికారి కృష్ణతేజ

బెలుగుప్ప, ఆగస్టు 20 ప్రభాతవార్త

బీర పంటను పరిశీలిస్తున్న ఉద్యాన అధికారి కృష్ణతేజ

మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం రోజు మండలంలోని రైతులను ఉద్యాన పంటలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పంటలు వేసుకునే విధానం, సబ్సిడి పై వారికి తెలియజేశారు. అందులో భాగంగా నక్కలపల్లి, గంగవరం, బెలుగుప్ప గ్రామాల్లో రెండు రోజులుగా కురిసిన వర్షాలు రావడంతో బీరపంట, బంతిపూలు, మామిడి తోటలు వారికి నష్టపోయిన రైతులను నష్టపరిహారంపై ప్రభుత్వానికి నివేదికలను అందజేస్తామని తెలియజేశారు. ప్రతిరైతు ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని ఉద్యాన పంటలపై సబ్సిడి 40శాతం సబ్సిడి ఇస్తామని రైతుకలు తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు పూర్తి సబ్సిడితో ఉద్యాన పంటలకు అవకాశం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్కలపల్లి సర్పంచు రామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లికార్జున, రైతు సిబ్బంది, కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన శాస్త్రవేత్త యుగంధర్, ప్రభుత్వ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుత్తిలో సర్దుబాటు ప్రక్రియను బహిష్కరించిన ఫ్యాక్టో నాయకులు

గుత్తి, ఆగస్టు 20 ప్రభాతవార్త

గుత్తి మండల విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం జరగాల్సిన ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను ఫ్యాక్టో ఆధ్వర్యంలో బహిష్కరించారు. సర్దుబాటు ప్రక్రియలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకుండా అలాగే కొనసాగించడం బావ్యం కాదని సంఘాల నాయకులు పేర్కొన్నారు. సీనియార్టీ సమస్యలు ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి సమస్యలు, వ్యక్తిగత సమస్యలు ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కారం కాకుండా సర్దుబాటు చేయడం బాధాకరమని ఫ్యాక్టో నాయకులు నాగరాజు, ప్రసాద్, సయ్యద్‌బాష, పోతులయ్య, శంకరయ్య, బసవరాజు, రమాదేవి, శ్రీధర్‌గౌడ్, శంకరయ్యలు పేర్కొన్నారు. అనంతరం సర్దుబాటులోని ఫిర్యాదులు పరిష్కరించిన అనంతరం ప్రక్రియను చేపట్టాలని వారు మండల విద్యాశాఖాధికారి రవినాయక్‌కు వినతిపత్రం అందచేశారు.

పరిటాల కుటుంబీకులను కలిసిన మైనార్టీ నాయకులు

ధర్మవరం రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త

పరిటాల సునీత, శ్రీరామ్‌లతో మైనార్టీ నేత పాగాకు షకీలా అహ్మద్

పట్టణానికి చెందిన టిడిపి హిందూపురం పార్లమెంట్ నాయకులు పొగాకు షకీలా అహ్మద్ అనంతపురంలోని పరిటాల నివాసంలో సునీత, శ్రీరామ్‌లను మర్యాద పూర్వకంగా కలిశారు. హిందూపురం పార్లమెంట్ పలు సమస్యలపై చర్చించడం జరిగిందని, త్వరలో పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ భరోసా ఇచ్చారు. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిసమస్యను పరిష్కరించేదిశగా కృషిచేస్తున్నారనితెలిపారు. గత ప్రభుత్వంలో పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు నిరాశ మిగిల్చిందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతుగా పార్టీ అధిష్టానానికి నిరంతరం సమాచారాన్ని అందించే విధంగా అన్ని వేళలా కృషి చేస్తానని తెలిపారు.

వడ్డెర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

-మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి, ఆగస్టు 19, ప్రభాతవార్త

మాజీమంత్రి పల్లెను సత్కరిస్తున్న వడ్డెర సంఘం నాయకులు

వడ్డెర్ల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తి తెదేపా క్యాంపు కార్యాలయం నందు శ్రీసత్యసాయి జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఇందుకూరి పల్లి ఉత్తన్న ఆధ్వర్యంలో మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిని దుశ్శాలువలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ, ఉత్తన్న తమ మండల వాసి అని, నిగర్వి, నిస్వార్థపరుడు, మృదుస్వభావి అయిన ఈయన జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఎన్నికవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ, వడ్డెర సంక్షేమ భవన నిర్మాణంకు స్థలం కేటాయించేందుకు కృషి చేయాలని, అలాగే భవన నిర్మాణానికి నిధులు సమకూరేలా ఎంపికి సిఫార్సు చేయాలని, దీనిపై జిల్లా అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చి భవన నిర్మాణానికి కావాల్సిన అనుమతులు, అందులో వసతుల కల్పనకు కృషి చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పల్లె మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడంతోపాటు, వడ్డెర సంక్షేమ భవనానికి అధికారులతో చర్చించి తన వంతు సహకారం అందిస్తాననిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు దండగల మారెప్ప, వడ్డెర్ల సంఘంసీనియర్ నాయకులు ఎర్రవంకపల్లి వలిపి ఉత్తన్న, సంఘం ప్రధాన కార్యదర్శి గోగుల చక్రపాణి, ఉపాధ్యక్షులు వల్లిపి గంగరాజు, కేతన వెంకటపతి, గొడ్డెలగల శ్రీరాములు, ఇడగుట్టురవిశంకర్, దండగల లక్ష్మిదేవి, రామసాగరం పెద్దన్న, పాల్గొన్నారు.

ఉమామహేశ్వర ఆలయ కమిటీ ఏకగ్రీవం

హిందూపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త

పట్టణంలోని త్యాగరాజనగర్‌లో వెలసిన శ్రీఉమామహేశ్వర శివాలయంలో సోమవారం సాయంత్రం నూతన కమిటీని సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో ఆలయ ప్రధాన అర్చకులుగా అశ్వర్థనారాయణమూర్తి, శాశ్వత గౌరవ అధ్యక్షులుగా గంగాధర్, గౌరవ సలహాదారుడు రాజశేఖర్, అధ్యక్షులు గోవిందరెడ్డి, కార్యదర్శి ప్రదీప్, కోశాధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, అశోక్‌కుమార్, డాక్టర్ నాగేంద్రబాబు, సహాయ కార్యదర్శులు జయరాంరెడ్డి, వెంకటేష్, గిరిధర్, ఉప కోశాధికారి బుడ్డప్ప, బాబు, బద్రి, కమిటీ మీడియా కో ఆర్డినేటర్ సాయిచరణ్, ప్రత్యేక సేవా కార్యకర్తగా శేషరెడ్డి, అదేవిధంగా 21 మంది ఇసి కమిటీ మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నేడు డిగ్రీ కళాశాలను పరిశీలించనున్న నాక్ బృందం

కళ్యాణదుర్గం, ఆగస్టు 20 ప్రభాతవార్త

స్థానిక ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నాక్ బృందం పరిశీలనకు రానున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా॥జయరామిరెడ్డి తెలిపారు. నాక్ బృందంలో చైర్‌పర్సన్‌గా అచార్య లింబాద్రి, మెంబర్ కో-అర్డినేటర్‌గా అచార్య బుడిన్ గోగాయ్, అచార్య శ్రీ ప్రభుచప్కే పాల్గొంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాలలోని వివిధ విభాగాలను, సందర్శించి విద్య, విద్యేతర అంశాలను పరిశీలించడంతో పాటు విద్యార్థుల ప్రతిభను అంచనా వేసి కళాశాల గ్రేడ్‌ను నిర్ణయిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా పూర్వ విదా ర్థులు, తల్లితండ్రులు హాజరు కావాలని విజ్ఞప్తి చేసారు.

కుందుర్పమ్మ దేవాలయానికి రహదారిని వేయాలి

కుందుర్పి, ఆగస్టు 20 ప్రభాతవార్త

03ATP20_03ATP20.qxd 20-08-2024 PM 11:27 Page 1

పేదల కడుపు మాడ్కొద్దు..సిపిఎం నేతలు

అనంతపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త బ్యూరో

సిపిఎం, అనంతపురం నగరంలోని పలు ప్రాంతాలలో, అదే విధంగా రాజీవ్‌కాలనీ పంచాయితీ పరిధిలో ఉన్నకాలనీలలో రేషన్ బియ్యం గత మూడు నెలలుగా పంపిణీ చేయడం లేదని ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఒకటవ నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల కడుపు నింపడానికి ఉపయోగపడుతున్న బియ్యాన్ని గత మూడు నెలులగా సరఫరాలో లోపాలు ఉన్న అధికారులు ఏ మాత్రం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కొందరు స్టోర్ డీలర్లు వచ్చిన బియ్యం వచ్చినట్లు పక్కదారి పట్టిస్తున్న అధికారులకు ఏ మాత్రం పట్టడం లేదని విమర్శించారు. ఎక్కడ చూసినా పేద ప్రజలు అందాల్సిన బియ్యం టన్నులు టన్నులు పక్క రాష్ట్రాలకు పోతున్న అరికట్టడంలో అధికా రులు పూర్తిగా నిర్లక్ష్యంగా ఉన్నారని విమర్శించారు.

రాజీవ్ కాలనీ పంచా యితీలో లీలా సుందరయ్య కాలనీలో ఉన్న పేదలకు గత మూడు నెలలుగా ఒక్క కుటుం బానికి కూడా బియ్యం సరఫరా చేయలేదంటే వీరి నిర్లక్ష్యం స్పష్టంగా తెలుస్తుందని విమర్శించారు. అందుకే పేద ప్రజలు కడుపు కాలి మంగళ వారం తహశీల్దారు ఆఫీస్ దగ్గర నిరసన చేపట్టారని తెలిపారు. ఇప్పటికైనా పేద ప్రజ లకు అందాల్సిన బియ్యాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులు ప క్కదారిలో పోతున్న బియ్యాన్ని అరికట్టాలని కోరారు. ఈ సంద ర్భంగా ప్రజా పంపిణీ పౌరసరఫరాల అధికారి

మాట్లాడుతున్న సిపిఎం నేతలు

శ్రీరాములుకి, భాషాకి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. వచ్చే నెల నుం చి పేద ప్రజలకు బియ్యం పంపిణీ సక్రమంగా అమలు చేస్తామని ఇప్పటి దాకా పంపిణీ చేయని కోటాను కూడా రేపు నెలలో వేస్తామని హామీ ఇవ్వడం తో పేదలు నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ కాలనీ ఉప సర్పంచు మసూద్, కాలనీవాసులు, శీనా, మోహన్, వన్నూరమ్మ, దస్తగిర మ్మ, మాబున్నీ, ఆషా, రాములమ మ్మ, లక్ష్మి, అనిత, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎక్కువ వర్షాల వలన ఆముదంలో పచ్చ పురుగు నివారణ

- మండల వ్యవసాయ అధికారి విజయకుమార్..

కూడేరు, ఆగస్టు 20 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలంలో జిల్లా వ్యాప్తంగా ఆగస్టు మాసంలో మండల వ్యాప్తంగా అధికంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. కూడేరు మండలంలో ఈ సంవత్సరం ఖరీఫ్‌లో రైతులు 2429 హెక్టాం ల్లకుపైగా ఆముదం పంట సాగు చేయగా, 4048 హెక్టార్లలో వేరుశనగ పంట, 2490 హెక్టార్లలో కందిపంట, 161 హెక్టార్లలో మొక్కజొన్న పంటలను మండల వ్యాప్తంగా రైతులు సాగు చేసినట్లు, మండల వ్యవసాయ అధికా రి తెలియజేశారు.

ఈ మధ్య కురుస్తున్న వర్షాల వల్ల ఇప్పటికే మండలంలో ఆగస్టు నెలలో 80 మీటర్లు వర్షపాతం నమోదు అయిందని తెలియజేశారు. కావున అధిక వర్షాలకు పొలాల్లో అక్కడక్కడ నీరు నిలబడి ఆముదం, మొక్క జొన్న, మొదలగు పంటలు వేరు వ్యవస్థకు గాలి సోకక, తెగుళ్ల వల్ల నష్టపో యే పరిస్థితి ఉన్న దృష్ట్యా నివారణకు యూరియా 20 గ్రామ్స్, లీటర్ నీటికి అంటే ఒక ఎకరాకు 200 లీటర్ల నీటికి 4 కేజీల యూరియాను, లేదా పొటాషియం నైట్రేట్‌ను 5 గ్రామ్, ఒక ల ఈటర్ నీటికి అంటే 200 లీటర్ల నీటికి 1 కేజీని మ ఒక్కలపై వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేస్తే మొక్కలు వదలిపోకుండా ఆరోగ్యంగా ఉంటాయి. మురుగు నీటిని కూడా అక్కడ నుంచి చిన్న క ఆలువల ద్వారా తొలగించాలి అని, ఆముదంలో పచ్చ పురుగు ఉధృతి ఉన్న దృష్ట్యా 2 ఎంఎల్ ప్రొఫెనో ఫాస్‌ను ఒక లీటర్ మందును 200 లీటర్ నీటికి కలిపి ఎకరాకు, వాతావర ణంలో అధిక తేమ కారణంగా ముందస్తుగా తెగుళ్ల నివారణకు శాఫ్ తెగుళ్ల మందును 1.5 జిఎం లీటర్ నీటికి కలిపి పిచికారి చేయ వలసిందిగా రైతు లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, వి.హెచ్ఎ పుల్లప్ప, గొట్కూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

గుండెపోటుకు గురై టిడిపి కార్యకర్త ఇలూరు నాగరాజు మృతి

- మృతుని కుటుంబానికి టిడిపి నేత ఆర్.ఆర్.రమేష్ రూ.5 వేల ఆర్థిక సహాయం

పామిడి, ఆగస్టు 20 ప్రభాతవార్త

పామిడి గ్రామపంచాయతీ 4వ వార్డుకు చెందిన టిడిపి కార్యకర్త ఇల్లూరు నాగరాజు గుండెపోటుకు గురై మృతి చెందారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు మంగళవారం టిటిపి నేత ఆర్.ఆర్.రమేష్ ఇలూర్లు నాగరాజు మృతదేహానికి పూలమాలతో నివాళి అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. టిడిపి కార్యకర్త ఇల్లూరు నాగరాజు అనారోగ్యం మృతి చెందటం బాధాకరం అంటూ రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆందోళన చెందవద్దని ధైర్యంగా ఉండాలని సూచిస్తూ పార్టీ అండగా ఉంటుందని ఆర్.ఆర్.రమేష్ వారికి భరోసా ఇచ్చారు.



ఇల్లూరు నాగరాజు మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న టిడిపి నేత ఆర్.ఆర్.రమేష్.

అసత్య ఆరోపణలతో వైద్యుల మనోభావాలను దెబ్బతీయవద్దు

- విలేఖరుల సమావేశంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శివకార్తీక్‌రెడ్డి

పామిడి, ఆగస్టు 20 ప్రభాతవార్త

నిస్వార్థ సేవలను అందిస్తున్న వైద్యులపై అసత్య ఆరోఫణలు చేస్తూ వారి మనోభావాలను దెబ్బతీయవద్దని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శివకార్తీ క్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు మంగళవారం ప్రభుత్వ వైద్యులు డాక్టర్ మహేష్, డాక్టర్ కమలాధర్‌తో కలిసి డాక్టర్ శివకార్తీక్‌రెడ్డి విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా ఎక్కడా లేనివిధంగా పామిడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు రోజుకు 500 నుండి 600 వరకూ ఓపి వైద్యసేవలు అందిస్తున్నామని తెలిపారు. విధినిర్వాహణలో ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడలేదని ప్రజల నుండి ఎటువంటి పిర్యాధులు లేకున్నప్పటికీ కొందరు తమ వారికి అసుపత్రిలో ఒప్పంద కార్మికులుగా చేర్చుకోవాలని తమపై ఒత్తిడి చేస్తున్నారని అయితే ఒప్పంద కార్మికులను చేర్చుకోవటం తమ పరిదిలో లేదని ఉన్నతాదికారుల పరిదిలో ఉంటుందని తెలియజేసినా ఈవిషయాన్ని జీర్ణించుకోలేని కొందరు తమపై పనిగట్టుకుని రెండు నెలల క్రితం ఫిర్యాధు చేయటం జరిగిందని తెలియజేశారు. ప్రస్తుత నేపద్యంలో పరుశురాముడు సామాజిక కార్యకర్త పామిడి అడ్రస్‌తో సిహెచ్‌సీ వైద్యసిబ్బందిపై ఎలాంటి ఆధారాలు లేకుండా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయటం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. ప్రజలకు నిస్వార్థంగా మొరుగైన వైద్యసేవలను అందిస్తున్న వైద్యసిబ్బందిపై అసత్య ఆరోపణలు చేయటం ద్వార వారి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శివకార్తీక్‌రెడ్డి.

మనోభావాలు దెబ్బతిని మానసిక వేధనకు గురవుతారన్నారు. ఎవరైనా అవినీతి అక్రమాలకు పాల్పడుతుంటే పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయవచ్చని అలాంటి వారిపై ఉన్నతాధికారులు విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటారని తెలియజేస్తూ ఇకపై అసత్య ఆరోపణలు చేయటం మానుకోవాలని డాక్టర్ శివకార్తీక్‌రెడ్డి హితవు పలికారు.

జూనియర్ డాక్టర్ పై హత్యచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

-నవ్యంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద నాగేంద్ర.

నిరసన తెలుపుతున్న నవ్యంధ్ర టీచర్స్ అసోసియేషన్

అనంతపురం రూరల్,ఆగస్టు20ప్రభాతవార్త:

జూనియర్ డాక్టర్ పై హత్యచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి నవ్యంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద నాగేంద్ర పేర్కొన్నారు. జూనియర్ డాక్టర్ పై హత్యచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ మంగళవారం అనంత రూరల్ మండలం చియ్యేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవ్యంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద నాగేంద్ర ఆధ్వర్యంలో సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నవ్యంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద నాగేంద్ర మాట్లాడుతూ సమాజంలో మానవ మృగాలు రోజు రోజుకు హెచ్చుమీరుతున్నారు. సమాజంలో ఆడపిల్లలకు ఎలాంటీ భద్రత లేకుండాపోతుందన్నారు. ప్రభుత్వ చట్టాలు ఎన్ని వచ్చిన ఆడపిల్లకు ఏమాత్రం రక్షణ లేకుండాపోతుందని కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై చేసిన హత్యచారం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. ఈ సంఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షించి వారిని వెంటనే ఉరి తీయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ఉపాధ్యాయులు విజయ్,ఉమామహేశ్వర్,నివేదిత, నాగమణీ, భారతి, పుల్లయ్య,భాస్కర్‌రెడ్డి,నళినాక్షి,శిరీష,ప్రసాద్ పాల్గొన్నారు.

జిల్లాఎస్పికి శుభాకాంక్షలు తెలియజేసిన పిపి రాచమల్లు హరినాథ్‌రెడ్డి

జిల్లా ఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్న పిపి రాచమల్లు హరినాథ్‌రెడ్డి

అనంతపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా ఎస్‌పి బాధ్యతలు తీసుకున్న జగదీష్‌ని జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్‌రెడ్డి తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

సంస్కృత భాషా దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

స్థానిక ఎస్‌వి డిగ్రీ, పిజి కళాశాల సంస్కృత శాఖ సంస్కృత భాషా దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల వైస్‌చైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి, దీప ప్రజల్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంస్కృత భాషా విశిష్టతను గూర్చి తెలియజేశారు. అలాగే కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వరప్రసాద్ సంస్కృత భాష వాటి విలువలు, సంస్కృతిని తెలియజేశారు. ఈ కార్యాక్రమంలో సంస్కృత శాఖ అధిపతి డాక్టర్ అంకె ఆదెప్ప మాట్లాడుతూ.. సంస్కృతం ఒకప్పుడు రాజభాషగా లేనందున మృతభాషగా కొంత మంది చెబుతున్నారని, కొంత మంది జీవద్బాషగా చెబుతున్నారని అన్నారు. అలాగే ముఖ్య అతిథి డాక్టర్ కెకె.శర్మ భాష ప్రాముఖ్యత, విశిష్టతను జీవన విధానాన్ని తెలియజేశారు. సెంట్రల్ యూనివర్సిటీ సంస్కృత ఆచార్యులు ప్రొఫెసర్ విశాల్ ప్రసాద్ సంస్కృతం సులభతరమైన వాటి అంశాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధిపతి డాక్టర్ మురళీ, హిందీ శాఖాధిపతి డా.శ్రీనివాస్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

పామిడిని అభివృద్ధి పథంలో నడిపిస్తాం

- ఈఓ చంద్రశేఖర్‌తో కలిసి వార్డుల్లో పర్యటించిన టిడిపి నేత ఆర్.ఆర్.రమేష్

పామిడి, ఆగస్టు 20 ప్రభాతవార్త

పామిడిని అభివృద్ధి పథంలో నడిపిస్తామని టిడిపి నేత ఆర్.ఆర్.రమేష్ పేర్కొనా న్నరు. గత కొన్నిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణంలోని 16, 17, 18వ వార్డుల్లోని డ్రైనేజీ కాలువలు చెత్తాచెదారంతో నిండిపోయి వర్షపునీటితో డ్రైనేజీనీరు పొంగిపొర్లుతుండటం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సమస్యను పరిష్కరించాలని ప్రజలు విన్నవిచటంతో మంగళవారం ఈఓ చంద్రశేఖర్‌తో కలిసి టిడిపి నేత ఆర్.ఆర్.రమేష్ ఆయాప్రాంతాల్లో పర్యటించి డ్రైనేజీ కాలువలను పరిశీలించారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు ఆర్.ఆర్.రమేష్ ఆయావార్డుల్లో తన సొంత నిధులను వెచ్చించి డ్రైనేజీ కాలువలు, గంగిరెడ్డికాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని జేసిబితో తొలగించి వర్షపునీరు ముందుళ్ళటానికి మార్గాన్ని సుగమం చేయించగా ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజాభ య్యన్నతికి పాటుపడుతూ పట్టణాభివృద్ధే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు ఆర్.ఆర్.రమేష్ తెలియజేశారు. ఈకార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజేపి నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జేసిబితో డ్రైనేజీ కాలువలో చెత్తాచెదారాన్ని తొలగించే ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్.ఆర్.రమేష్.

ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాలి

- పేదరికాన్ని పారద్రోలటమే లయన్స్‌క్లబ్ లక్ష్యం

- ప్రభుత్వ ఆయూస్ సీనియర్ వైద్యాధికారి డాక్లర్ నల్లపాటి తిరుపతినాయుడు

పామిడి, ఆగస్టు 20 ప్రభాతవార్త

ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకుని ముందుకు సాగాలని ప్రభుత్వ ఆయూస్ సీనియర్ వైద్యాధికారి, పామిడి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్లర్ నల్లపాటి తిరుపతినాయుడు పిలుపునిచ్చారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకరకంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ వారు మంగళవారం స్థానిక శ్రీ వాసవి కళ్యాణ మండపం నందు ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పేదరికాన్ని పారద్రోలటమే లయన్స్‌క్లబ్ లక్ష్యం అన్నారు. కంటిచూపు బాగుంటేనే అందరూ వారి వారి పనులను విజయవంతంగా చేసుకోగలరని చూపు లేకుంటే జీవితం అంధకారమేనని అని తెలియజేశారు. లయన్స్‌క్లబ్ ద్వార ఆరోగ్యం పరంగా సేవా కార్యక్రమాలను చేపడుతూ తోటివారిని సేవా దృక్పదం వైపుగా నడిపిస్తున్నామని తెలియజేస్తూ ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకుంటూ లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాల్లో బాగస్వాములకావాలని కోరారు. శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ మానవ జీవిత గమ్యానికి కంటిచూపే మార్గాన్ని చూపిస్తుందని అందువల్ల కళ్ళను నిర ్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం డాక్టర్ జగదీష్ కంటిచూపు మందగించిన 150 మందికి పరీక్షలు చేపట్టి వారిలో 62 మందిని వారిని ఆపరేషన్లకు రెఫర్ చేశారు. కంటి పరీక్షలను చేయించుకోవటానికి వచ్చిన ప్రజలతో షాదీఖానా కిటకిటలాడగా ఉచిత కంటి మెగా వైద్యశిభిరానికి విశేష స్పందన లభించింది. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ చైర్‌పర్సన్ డాక్టర్ మురళీకృష్ణ, మెంబర్‌షిప్ చైర్‌పర్సన్ డాక్టర్ శాంతిప్రియ, అధ్యక్షులు రఘువీర్‌రావు, ఉపాధ్యక్షులు జయరామ్‌రావు, ప్రచార కార ్యదర్శి రోషన్ జమీర్, కోశాధికారి షేక్షావళి, డైరెక్టర్లు సుహాన్‌కుమార్, సురేష్‌కుమార్, షేక్షావళి, గంగశేఖర్(ఆర్ఎంపి), శంకర కంటి ఆసుపత్రి ఆర్గనైజర్ శివకుమార్, శంకర కంటి, లక్ష్మి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొనా న్నరు.

కంటిచూపు మందగించిన వ్యక్తిని పరీక్షిస్తున్న కంటి వైద్యనిపుణులు డాక్టర్ జగదీష్.

దబోల్కర్ ఆశయాలను కొనసాగిద్దాం..

- జెవివి నగర గౌరవ అధ్యక్షురాలు డా.పి.ప్రసూన

అనంతపురం అర్బన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

మూఢ నమ్మకాల నిర్మూలనకు కృషి చేసిన మహారాష్ట్రకు చెందిన నరేంద్ర దబోల్కర్ ఆశయాలను కొనసాగించాలని జేవివి నగర గౌరవాధ్యక్షురాలు పి.ప్రసూన తెలియజేశారు. మంగళవారం నరేంద్ర దబోల్కర్ వర్ధంతి సందర్భంగా సంగమేష్ నగర్‌లోని జెవివి కార్యాలయంలో ఆయన వర్ధంతి సభా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మూఢ నమ్మకాలను ఆసరాగా చేసుకుని కొంత మంది స్వామిజీలు అవతారం ఎత్తి ప్రజల మాన ప్రాణాలతో చెలగాటమాడటం అనేక సందర్భాలలో వెలుగు చూసిన విషయం మనందరికీ తెలిసిందేనని, అలాంటి వాటిఇక వ్యతిరేకంగా నరేంద్ర దబోల్కర్ పెద్ద ఎత్తున కృషి చేశారని వాటి నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వాలు చట్టం తీసుకురావాలని ఆయన పోరాటం నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నగర నాయకులు కె.వీరరాజు, గాంగే నాయక్, లక్ష్మినారాయణ, బాబ్జాన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన అనంతపురం ఎమ్మెల్యే

అనంతపురం,

ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా ఎస్పీ పి.జగదీష్‌ని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఉన్న ఎస్పీకి పుష్పగుచ్చం అందజేసి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎస్పీకి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

కంపోస్టుయార్డులో చెత్త వేరు చేసే పనులు చేపట్టాలి

'- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

కంపోస్టు యార్డును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 20 ప్రభాతవార్త

కంపోస్టుయార్డులో చెత్త వేరు చేసే పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డులో వున్న కంపోస్టు యార్డును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కంపోస్టుయార్డులో ప్రభుత్వ నిబంధనల ప్రకారం పొడి చెత్త వేరు చేసే పనులు చేపట్టాలన్నారు. ఇక్కడ ఏమైనా సమస్యలు వున్నాయా అంటూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కంపోస్టినయార్డు విస్తరణకు ఏవైనా అవకాశాలు వున్నాయి అంటూ అధికారులతో ఆరా తీశారు. ప్రజలు ఇబ్బంది పడకుండా చెత్త వేరు చేసే పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో పొడి, తడి చెత్త సేకరణ చేయాలని, అన్ని చోట్ల యాక్టివిటీలను మొదలు పెట్టాలన్నారు. ఈ సందర్భంగా అనంతపురం రూరల్ పరిధిలోని సర్వేనెంబర్ 26లో 12.46 ఎకరాల్లో కంపోస్టియార్డు ఏర్పాటు చేయడం జరిగిందని 2022 జనవరి నుండి జనవరి 2023 వరకు నోషన్ గ్రీన్ ఏజెన్సీ ద్వారా చెత్త వేరు చేసే పనులు చేపట్టడం జరిగిందని, ఇంకా చెత్త వేరు చేసే పనులు వున్నాయని తదితర వివరాలను నగరపాలక సంస్థ అధికారులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ పివిఎస్ఎస్ మూర్తి, ఇన్‌చార్జ్ సూర్యనారాయణ, డిఇ సుభాష్, తహశీల్దార్ హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఎంపిని కలిసిన కాపు సంఘం నాయకులు

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

బెంగుళూరు సెంట్రల్ బిజెపి పార్లమెంటరీ మెంబర్ పిసి మోహన్‌ను బెంగుళూరులోని ఆయన కార్యాలయంలో అనంతపురం జిల్లా కాపు సంక్షేమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఆయన నాలుగు పర్యాయాలు ఎంపిగాను, రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ప్రస్తుతం వున్న రాజకీయ పరిణామాల్లో అన్నిమార్లు గెలుపొందడమంటే ఆషామాషీ కాదని అలాంటి వ్యక్తి కాపు బిడ్డ అయినందుకు గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన జిల్లా బలిజ సంఘం నాయకులు పేరూరు శ్రీనివాసులు, వెన్నెల కృష్ణ, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కాసెట్టి సంజీవరాయుడు, అనంతపురం నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు గ్రంథి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, ఆర్జా శ్రీనివాసరావు, బెంగుళూరు ఐటి ఉద్యోగులు కళ్యాణ్, కిషర్, ఆదర్శ్, తదితరులు పాల్గొన్నారు.

ఫిషింగ్ కార్యకలాపాలు విస్తరించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 20 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం మత్స్యశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఫిషింగ్ కార్యకలాపాలు విస్తరించాలన్నారు. ఫిషింగ్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనే అర్హులైన మత్స్యకారులను గుర్తించి లైసెన్స్‌లు జారీ చేయాలన్నారు. నీటి కొరత కారణంగా జిల్లాలో 25 శాతం మాత్రమే విత్తనోత్పత్తి సాధించిందని అనంతపురం సూపరింటెండెంట్ ఇంజనీర్, హెచ్ఎల్‌సితో సమన్వయం చేసుకుని లక్ష్యాలను సాధించుటకు కృషి చేయాలన్నారు.

రిజర్వాయర్, చెరువులు ప్రస్తుతం ఉతన్పత్తి చేసిన క్యాట్ల, రోహు, మృగ జాతులతో పాటు ఇతర జాతుల చేపలను కూడా వృద్ధి చేయు విధంగా చూడాన్నారు. మినీ ఫిష్ వెడ్డింగ్ యూనిట్స్ సెంటర్లను ఏర్పాటు చేయు విధంగా లబ్దిదారులను గుర్తించాలన్నారు. మత్స్యశాఖ కార్యాలయంలో ఖాళీగా వున్న పోస్టులను వెంటనే భర్తీ చేసేందుకు నివేదికలు తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, ఫిషరీస్ డిడి శ్రీనివాసనాయక్, ఎడ్డిఒలు ఫకీరయ్య, లక్ష్మినారాయణ, ఆసిఫ్, సూపరింటెండెంట్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

04ATP20_04ATP20.qxd 20-08-2024 PM 11:02 Page 1

డ్వామా పీడీ పోస్టు కోసం తీవ్ర ప్రయత్నం...!

ఇది వరకే అవినీతి ఆరోపణలతో ప్రభుత్వానికి సరెండర్ - తిరిగి అదే పోస్టు కోసం ఓ ప్రజా ప్రతినిధి చుట్టు ప్రదిక్షణలు - ఇది ఓ సంక్షేమ శాఖ అధికారి తీరు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

ఇది వరకే ఆ పీడీ పోస్టులో పనిచేస్తూ అవినీతి ఆరోపణలతో ప్రభుత్వానికి సరెండర్ అయ్యారు. కానీ తిరిగి తన వర్గానికి చెందిన ఓ ప్రజా ప్రతినిధి అండతో ఆ పీడీ పోస్టులోకి రావడానికి ఓ సంక్షేమ శాఖలో పనిచేస్తున్న అధికారి తీవ్ర ప్రయత్నం చేస్తుండటం గమనార్హం. అనంతపురం జిల్లా డా్వమా పీడీగా వేణుగోపాల్ రెడ్డి (జైలు శాఖ) డిప్యూటేషన్ మీద పనిచేస్తున్నారు. ఆ పోస్టు కోసం ప్రస్తుతం జిల్లాలోని ఓ సంక్షేమ శాఖలో డిప్యూటేషన్ మీద పనిచేస్తున్న ఓ అధికారి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన ఓ శాఖలో డివిజనల్ స్థాయి అధికారి. ఆయనకు ఆ పోస్టులో కొనసాగేందుకు ఇష్టంలేక, జిల్లా అధికారిగా కొనసాగాలనే బలమైన కోరికతో పలు శాఖకు జిల్లా అధికారిగా డిప్యూటేషన్ మీద వెళ్తుంటారు. అందులో భాగంగా ఆయన గత ప్రభుత్వంలో ఓ మాజీ ప్రజా ప్రతినిధి సహకారంతో అప్పటి ఇన్‌ఛార్జ్ మంత్రి అండతో శ్రీ సత్యసాయి జిల్లా డ్వామా ఏపీడీగా పోస్టింగ్ తెచ్చుకున్నారు. అక్కడ ఆయనపై తీవ్ర అవినీతి ఆరోపణలు, ఫిర్యాదులు రావడంతో గత ప్రభుత్వమే సరెండర్ చేస్తూ ఆ బాధ్యతలను మరొకరికి అప్పగించింది.

ఇటీవల ఎన్నికల ముందు తిరిగి ఆయన తన బంధువు అయిన మాజీ ప్రజా ప్రతినిధి సహకారంతో అనంతపురం జిల్లా లోని ఓ సంక్షేమ శాఖ అధికారి గా (డిప్యూటేషన్) పోస్టింగ్ తెచ్చుకొని కొనసాగుతున్నాయి. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం (టీడీపీ- జనసే- బీజేపీ) అధికారంలోకి రావడంతో ఆ అధికారి రూట్ మార్చి తన వర్గానికి చెందిన ఓ ప్రజా ప్రతినిధిని కలిసి అనంతపురం డ్వామా పీడీ పోస్టు కోసం ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు ఆ శాఖలో తీవ్ర చర్చ జరుగుతోంది. అంతే కాదు ఆ అధికారి సమగ్రశిక్ష ఏపీసీ, డ్వామా పీడీ రెండు పోస్టులు కోసం గత మూడు నెలలుగా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తన సన్నిహితులతో చెప్పినట్లు తెలిసింది. ఏపీసీ రాకపోయినా పీడీ పోస్టు ఖచ్చితంగా వస్తుందని, తానే పీడీగా వస్తాయనని తన సన్నిహితులకు చెప్పడంతో డ్వామా, ఆ సంక్షేమ శాఖలోని ఉద్యోగులు అందరూ చర్చించుకుంటున్నారు. ఇక జిల్లా అధికారి పోస్టులోకి రావాలంటే జిల్లా మంత్రి లెటర్ తప్పనిసరి. కానీ ఆ అధికారికి జిల్లా మంత్రి నుంచి ఎలాంటి ఇవ్వలేదని సమాచారం. అయినా కూడా ఆ అధికారి పీడీ పోస్టులోకి రావడానికి తన వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధితో మాట్లాడి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఆ అధికారి అవి నీతి, అక్రమాలకు పాల్పడుతున్నారనే తీవ్ర ఆరోపణలతో ఆయన్ను పీడీగా నియమించిన గత ప్రభుత్వమే దాదాపు పది నెలల క్రితమే ప్రభుత్వానికి సరెండర్ చేయడం జరిగింది. ఇలాంటి అధికారి తిరిగి పీడీ పోస్టు కోసం చేస్తున్న ప్రయత్నాలకు ఓ ప్రజా ప్రతినిధి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తున్నట్లు సమాచారం. అయితే ఆ అవినీతి అధికారికే పీడీ పోస్టు దక్కుతుందా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

అనంతపురం జిల్లా డ్వామా కార్యాలయం

డిఎస్సీలో మిగతా సబ్జెక్టులతో సమానంగా హిందీ పోస్టులను విడుదల చేయాలి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

2024-25 విద్యా సంవత్సరమునకు హిందీ పండిత శిక్షణ కళాశాలను పునరుద్ధరించండి రాబోయే డిఎస్సీలో మిగతా సబ్జెక్టులతో సమానంగా హిందీ ఉపాధ్యాయుల, పిజిటి, హిందీ పోస్టులను భర్తీ చేయాలని కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడికి హిందీ ప్రసారసభ హైదరాబాద్ ప్రతినిధుల బృందం విన్నవించారు. 2024-25వ విద్యా సంవత్సరం ఎల్‌పిసెట్ భాషా పండిత ప్రవేశ పరీక్షను నిర్వహించి హిందీ పండిత శిక్షణ ప్రవేశాలు నిర్వహించాలని హిందీ ప్రచార సభ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని హిందీ పండిత శిక్షణ కళాశాల నిర్వహణకు ప్రత్యేక అనుమతి ఇవ్వాలని హిందీ ప్రచార సభ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ ఎస్.గైబువల్లి, ఏపి హిందీ ప్రచారసభ అధ్యక్షుడు సిఎల్.నాయుడు,ప్రచార సంచాలకులు కోనే శ్రీధర్ కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మో హన్‌నాయుడుకి విన్నవించారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రెటరీ ఎస్.గై బువల్లి కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడుకి తెలియజేస్తూ హిందీ ప్రచార సభ హైదరాబాద్ 1935వ సంవత్సరం స్వాతంత్ర్యం రాకముందు స్తాపించబడినదని స్వాతంత్ర్యోద్య మ ంలో హిందీ భాష ద్వారా దక్షి ణ భారతదేశం ప్రజలను ఏక ం చేయడంలో కీలక పాత్ర పోషించిందని, లక్షల మంది విద్యార్థులకు, పాఠశాల కళా శాల స్థాయి నుంచి హిందీ పరీ క్షల ద్వారా హిందీ భాష మీద అవగాహన ప్రావీణ్యం సంపది ంచడం జరిగిందని, సంస్థ ద్వారా హిందీ పండిత శిక్షణ పొంది ఆంధ్రప్రదేశ్, తెలం గాణ, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలో వేలాది మంది ప్రభు త్వ, ప్రైవేటు హిందీ ఉపాధ్యాయ అధ్యా¬కులుగా ఉద్యోగ ఉపాధి అవకా శాలు పొందారని, గత వైఎస్ఆర్ ప్రభుత్వం 2021లో ఎల్‌పి సెట్‌ను నిర్వహి ంచి ఫలితాలను విడుదల చేసిన కళాశాలకు కౌన్సిలింగ్ నిర్వ హించ లేదని, దీనిమీద ఎటువంటి చర్యలు లేవన్నారు. ఈ కార్యక్ర మంలో శ్రీకాకుళం శాసనసభ సభ్యులు గండు శంకర్, హిందీ ప్రచార సభ హైదరా బాద్ జనరల్ సెక్రెటరీ ఎస్.గైబువల్లి, ఉపాధ్యక్షులు మంచుపల్లి శ్రీరాములు, ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభ అధ్యక్షుడు డా.సిఎల్. నాయుడు, ప్రచార సంచాలకులు కోనే శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో అక్రమాలు తేల్చండి

- డిఆర్‌ఓ రామకృష్ణారెడ్డిని కలిసిన సిపిఎం జిల్లా నేతల బృందం

అనంతపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి వద్ద ఉన్న టమోటా మార్కెట్‌లో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, కష్టపడి పండించిన అన్నదాతలను ఆదుకోవానలి సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ నేతృత్వంలో సిపిఎం నేతల బృందం మంగళవారం అనంతపురం డిఆర్‌ఓ రామకృష్ణారెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించింది. ఆ వినతిపత్రంలో వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం జిల్లాలో సుమారు 23 వేల హెక్టార్లలో టమోటా పంట సాగు చేస్తున్నారు. పండించిన పంటను రైతులు అనంతపురం నగరానికి సమీపంలో ఉన్న కక్కలపల్లి మ ఆర్కెట్,మదనపల్లి, పలమనేరు మార్కెట్లలో అమ్మకాలు జరు పుకుంటున్నారు. గతరెండు మూడు రోజులు కక్కలపల్లి మార్కెట్ వద్ద రైతు లు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. మండీ వారు వసూలు చేస్తున్న పది శాతం కమిషన్, అసోషియేషన్‌పేరిట లారీల నుండి చేస్తున్న భారం తమపై పడుతుందని, బయటి నుంచి వ్యాపారులను, లారీలను రానివ్వడం లేదని రైతులు చెబుతున్నారు. వీటిపై తమరు జోక్యంచేసుకుని సమగ్రంగా విచారణ జరిపించి పరిష్కరించాలని కోరుతున్నాము. అనంతపు రంరూ రల్‌లోని కక్కలపల్లి వద్ద 28 టమోటా మార్కెట్‌లో వ్యాపారస్తులు, లారీ అసోషియేషన్ యాజమాన్యాల మధ్య విభేదాలు రావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టమోటా కొనుగోలులో కొందరి పెత్తనం జరుగుతున్నట్లు లారీ అసోషియేషన్ పేరుతో లారీకి రూ.500, స్తానిక మ ండీల మెయింటనెన్స్ పేరుతో 500 నుంచి 2500 వరకు అక్రమ ంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. వీటిపై రైతులు ఆందోళనకు దిగడంతో వ్యాపారస్తులు మూడు రోజుల నుంచి వేలం వేసే సమ యంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. జిల్లాలో ఉన్న టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లానేతలు కోరారు. ఈ సందర్భంగా వారు.. ప్రభుత్వమే టమోటా మార్కెట్ ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి, ప్రస్తుతం మార్కెట్‌లో తీసుకుంటున్న 10 శాతం కమిషన్‌ను గరిష్టంగా తగ్గించాలి, ధర తక్కువ ఉ న్న సమయంలో కమీషన్ మూడు నాలుగు శాతానికి మించకుండా ఉండాలి, ఒకసారి వేలం వేసి ధర నిర్ణయించిన తర్వాత ధర తగ్గించకుండా చర్యలు తీసుకోవాలి, జిల్లాలో టమోటా పంట ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయా లి, మార్కెట్ శాఖ అధికారులు రెగ్యులర్‌గా పర్యవేక్షణ చేయాలి తదితరాలను డిమాండ్ చేశారు. అనంతపురం డిఆర్‌ఓను కలిసిన వారిలో సిపిఎం జిల్లాకార్యదర్శి వి.రాంభూపాల్‌తోపాటు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప, ఎస్.నాగేంద్రకుమార్, ఎం.బాలరంగయ్య, ఆర్‌వి నాయుడు, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

డిఆర్‌ఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నూతన పారిశ్రామిక విధానంపై ప్రత్యేక దృష్టి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి) సహకరిస్తుందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు మరిన్ని జిల్లాలో ఏర్పాటు కావాల్సి వుందన్నారు. 15 శాతానికి పైగా వృద్ధిరేటు సాధనే లక్ష్యంగా నూతన పాలసీ వుండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ సమావేశంలో ఫీడ్ బ్యాక్‌ను సేకరించి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. 21న పరిశ్రమల శాఖామంత్రుల అధ్యక్షతన రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు పారిశ్రామిక దృశ్యాన్ని రూపొందించడంలో సహాయపడే అభిప్రాయాలు, సూచనలను సేకరించేందుకు ఈ సమావేశం ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు. ముఖ్యంగా పెట్టుబడి సౌకర్యం, రంగాల దృష్టి, రెగ్యులేటరీ పర్యావరణం, మౌళిక సదుపాయాలు, అనుబంధ సేవలు, సంబంధించి పారిశ్రామిక వేత్తల అభిప్రాయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

నూతన పారిశ్రామిక విధానం అభివృద్ధి చేయడానికి అవసరమైన విలువైన ఇన్‌పుట్‌ల కోసం పారిశ్రామికవేత్తలతో చర్చించి వారి నుండి అవసరమైన ప్రతిపాదనలను సేకరించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు శేషాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమలు పడుతున్న అధిక విద్యుత్ చార్జీల సమస్యలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమస్యలు తెలియచేశారు. నూతన పారిశ్రామిక విధానం 2024-29లో పొందుపరచాలన్నారు. ఈ సందర్భంగా ఫ్యాప్సియా ప్రతినిధులు నాగరాజు, డిక్కి ప్రతినిధులైన నరసింహులు, సిక్కి ప్రతినిధులు రాజ్‌కుమార్, పారిశ్రామికవేత్తలు, రాయదుర్గం గార్మెంట్స్ అసోసియేషన్ సభ్యులు, ఫుడ్ ప్రాసెసింగ్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీరామిరెడ్డి, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, తదితరులు నూతన పారిశ్రామిక విధానంపై తమ తమ అభిప్రాయాలు, సూచనలు తెలియచేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇండస్ట్రీస్ అధికారి జి.నాగరాజరావు, చేనేత జౌళిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అప్పాజీ, వ్యవసాయశాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, కమర్షియల్ ట్యాక్స్ డిప్యూటి కమీషనర్ సోనియాతార, పరిశ్రమలశాఖ ఎడి రాజశేఖర్‌రెడ్డి, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్‌కుమార్, ఏడి వివేకానందస్వామి, ఎల్‌డిఎం నరసింగరావు, ఏపిపిసిబి కిషోర్‌రెడ్డి, డిపిఒ ప్రభాకర్‌రావు, ఫ్యాక్టరీస్ డిప్యూటి చీఫ్ ఇన్‌స్పెక్టర్ కేశవులు, ఏపిఎస్‌పిసి బిఎం మహేష్, నాబార్డ్ ఏజిఎం అనూరాధ, బిసి కార్పోరేషన్ ఇడి సుబ్రమణ్యం, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, డిటిసి వీర్రాజు, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణచౌదరి, జెఎన్‌టియు ప్రతినిధి విశాలి, ఎస్‌కెయు ప్రతినిధి రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

సినిమాల్లోనే కాదు.. సేవా కార్యక్రమాల్లో కూడా చిరంజీవి మెగాస్టారే

- రాష్ట్ర చిరంజీవి అభిమాన యూత్ అసోషియేషన్ అధ్యక్షుడు భవానీ రవికుమార్

అనంతపురం అర్బన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

సినిమాల్లో మాత్రమే కాకుండా సేవా కార్యక్రమాల్లో కూడా చిరంజీవి మెగాస్టార్ అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రాష్ట్ర చిరంజీవి అభిమాన సంఘం ఆ ధ్వర్యంలో ఇవాళ మెగా రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు. చిరం జీవి అభిమాన యూత్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భవాని రవికుమార్ తోపాటు వందలాది మంది చిరంజీవి, రాంచరణ్ అభిమానులు నగరంలోని పాత తహశీల్దారు కార్యాలయం ఆవరణంలో ఈ శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణతో కలిసి ప్రారంభించారు. రక్తదానం చేస్తున్న వారిని ఎమ్మెల్యే, ఎంపి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. చిరంజీవి చాలా కష్టపడి సిని మాల్లో మెగాస్టార్ స్థాయికి వెళ్లారన్నారు. ఈ కార్యక్రమంలో రాంచరణ్ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షులు ఇమామ్ హుస్సేన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ కూచి హరి, చిరింజీవి అభిమాన సంఘం సభ్యులు చలపతి, చంద్రమౌళి, షామీర్, శేషాద్రి కాయగూరల లక్ష్మి ప్రసాద్, అకీరా సాగర్, చరణ్, సాయి చరణ్, వెంకీ, జెకె రమేష్, సురేష్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిభిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎంపిలు

రక్తదానం చేస్తున్న దృశ్యం

సర్టిఫికెట్లను అందజేస్తున్న దృశ్యం

జూనియర్ డాక్టర్ మౌమిత అత్యాచారంకి నివాళులు

అర్పించిన నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ నేతలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల చియ్యేడులో నవ్యాంధ్ర టీచ ర్స్ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద నాగేంద్ర ఆధ్వర్యంలో జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్య ఘటనలను ఖండిస్తూ ఆమెకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవ మృగాలు రోజురోజుకి హెచ్చు మీరుతున్నారు. సమాజంలో ఆడపిల్లలకి ఎలా ంటి భద్రత లేకుండా పోతోందన్నారు. ప్రభుత్వ చట్టాలు ఎన్ని ఆడపిల్లల కి రక్షణగా వచ్చిన భద్రత లేకుండా పోయిందన్నారు. కలకత్తాలో జరిగిన జూనియర్ డాక్టర్ మౌమిత అత్యాచారం, హత్య సభ్య సమాజం తలదిం చుకునేలా ఉందన్నారు. సంఘ టనకి కారణం అయిన వారికి ఉరి శిక్ష విధి ంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట రమణ, ఉపాధ్యాయులు విజయ్, ఉమామహేశ్వర్, నివేదిత, నాగమణి, భారతి, పుల్లయ్య, భాస్కర్‌రెడ్డి, నళినాక్షి, శిరీష, ప్రసాద్ పాల్గొన్నారు.

జూనియర్ డాక్టర్ మౌమితకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

తమ వాణిని అసెంబ్లీ, పార్లమెంట్‌లోనూ వినిపించండి

- జిల్లా సర్వజన ఆసుపత్రి డాక్టర్లు

ఎంపి, ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేస్తున్న దృశ్యాలు

అనంతపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి

సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్సు రాష్ట్రంలో కేంద్రంలో అమలు చేయాలని, మన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస వసతులు కల్పించాలని మంగళవారం జిల్లా జూనియర్ డాక్టర్ల అసోషియేషన్ సంఘం నాయకులు డాక్టర్లు హరికృష్ణ, ఆరిఫ్, నవీన్, నవీన్, విగ్నేష్, మణికొండ, మణికంఠ సమరసింహా, తరుణ్, మౌనిక, ప్రియాంక, స్వప్న, హర్ష, నవ్య తదితరులు పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ, బి.కె.పార్థసారథి లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కలకత్తా తరహా మన జిల్లాలో సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేలా కృషి చేయాలని వారు కోరారు.

సంస్కృత భాషా దినోత్సవం

- ఎస్వీ డిగ్రీ అండ్ పిజి కళాశాలలో సంస్కృత భాష దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

స్థానిక ఎస్‌వి డిగ్రీ, పిజి కళాశాల సంస్కృత శాఖ సంస్కృత భాషా దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల వైస్‌చైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి, దీప ప్రజల్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంస్కృత భాషా విశిష్టతను గూర్చి తెలియజేశారు. అలాగే కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వరప్రసాద్ సంస్కృత భాష వాటి విలువలు, సంస్కృతిని తెలియజేశారు. ఈ కార్యాక్రమంలో సంస్కృత శాఖ అధిపతి డాక్టర్ అంకె ఆదెప్ప మాట్లాడుతూ.. సంస్కృతం ఒకప్పుడు రాజభాషగా లేనందున మృతభాషగా కొంత మంది చెబుతు న్నారని, కొంత మంది జీవద్భాషగా చెబుతున్నారని అన్నారు. అలాగే ముఖ్య అతిథి డాక్టర్ కెకె.శర్మ భాష ప్రాముఖ్యత, విశిష్టతను జీవన విధానాన్ని తెలియజేశారు. సెంట్రల్ యూనివర్సిటీ సంస్కృత ఆచార్యులు ప్రొఫెసర్ విశాల్ ప్రసాద్ సంస కృతం సులభతరమైన వాటి అంశాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధిపతి డాక్టర్ మురళీ, హిందీ శాఖాధిపతి డా.శ్రీనివాస్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలు కాపాడండి

- డిఎస్పీ, సిఐలతో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియో జక వర్గం వ్యాప్తంగా శాంతి భద్రతలు సంరక్షించాలని కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు స్థానిక డియస్సీ, సిఐలకు సూచించారు. మంగళవారం స్థానిక ప్రజావేదిక వద్ద డిఎస్పీ రవి బాబు, సిఐ హరినాథ్‌లతో శాంతి భద్రతలు, పట్టణంలోని ట్రాఫిక్‌లపై చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు, అసౌకర్యాలు కల్పిస్తే ఎవరిని ఉపేక్షించ వద్దన్నారు. మట్కా, పేకాటలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను మండలానికి పరిమితం చేయాలి - అపుస్ నేతలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల సర్దుబాటు జరుగుతున్న కొలది రోజురోజుకు ఉపాధ్యాయులలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోందని అపుస్ నేతలు అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, జిల్లాప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్దుబాటు మండల స్థాయిలోనే పూర్తి చేసి తర్వాతనే డివిజన్ స్థాయిలో ఉపాధ్యాయుల విల్లింగ్‌తో జరపాలన్నారు. మండల స్థాయిలో ఎస్‌జిటిల అవసరం ఉన్నప్పటికీ ముఖ యంగా క్వాలిఫైడ్ ఎస్‌జిటిలను బలవంతంగా ఇష్టం లేకపోయినప్పటికీ ఉన్నత పాఠశాలలకు కేటాయిస్తున్నారన్నారు.

మాట్లాడుతున్న అపుస్ నేతలు

నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో ఉన్న టువంటి నారాయణ గర్ల్స్ క్యాం పస్‌లో గత 4 రోజుల నుంచి కనీసం తాగడానికి మంచి నీరు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులకు మంచి నీరు లేక విద్యార్థులకు మంచి నీరు సౌకర్యం, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యార్థినీలు, ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, బిసి విద్యార్థి సమైక్య నాయకులు నారాయణ కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య,ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్, బిటి విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్‌లు మాట్లాడుతూ.. నారాయణ విద్యా సంస్థలు ఇష్టం వచ్చినట్లు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయలకు ఫీజులు రూపంలో వసూలు చేసుకొని కనీస సౌకర్యాలను సైతం ఏర్పాటు చేయకుండా విద్యార్థులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ క ఆర్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాల నేతలు

పండ్లతోటల సాగుకు 40శాతం రాయితీలు

బుక్కరాయసముద్రం ఆగస్టు 20 ప్రభాతవార్త

పండ్ల తోటలు సాగుచేయు రైతులకు ప్రభుత్వం నుండి 40 శాతం రాయితీలు అమలుచేయడం జరుగుతుంది ఈ అవకాశాన్ని పండ్లతోటల పెంపకం రైతులందరు ఉపయోగించుకోవాలని ఉద్యాన శాఖ అధికారి శైలజ తెలిపారు. మంగళవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని ఎంపీడిఓ కార్యాలయంలో 2024=25 ఆర్థిక సంవత్సరంలో అమలవుతున్న ఎంఐడిహెచ్చ్ పథకం గురించి వివరించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ నూతన పండ్ల తోటల పెంపకంలో జామ,నేరేడు, బొప్పాయి, దానిమ్మ ,డ్రాగన్‌ఫ్రూట్, సీతాఫలం తదితర సాగుచేయుచున్న రైతులకు 40శాతం రాయితీలు అమలుచేయడం జరుగుతుందన్నారు.పూల తోటల పెంపకం కింద బంతి,మల్లె, చామంతి,సాగుచేస్తున్న రైతులకు రాయితీ 5 ఎకరాలవరకు ఒక రైతుకు ఇవ్వడం జరుగుతుందన్నారు.దానిమ్మ పంటకోత సమయం పక్షులు నుండి పంటను కాపాడు కొనుటకు తోటచుట్టూ నెట్(వల) వేసుకున్న రైతులకు ఒక హెక్టార్ 33000,ఇవ్వడం జరుగుతుందన్నారు.పంట కోత అనంతరం ప్యాకోస్ నిర్మాణం నీటికుంటలకు రైతులు దరఖాస్తుచేసు కోవచ్చను ఈ పంట నమోదు వేగవంతం చేయాలన్నారు.డ్రిప్ పరికరాలు కావలసిన రైతులు రైతుసేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని రైతుసేవా సిబ్బందికి ఆదేశాలు జారిచేయడం అయినది.ఈ కార్యక్రమంలో బుక్కరాయసముద్రం ,శింగనమల మండలాల రైతులు పాల్గొన్నారు.

మాట్లడుతున్న ఉద్యానశాఖ అధికారి శైలజ

చెరువు తూము వెంటనే మరమ్మత్తులు చేయండి : ఎమ్మెల్యే అమిలినేని

చెరువుతూమును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

పాఠశాల అభివృద్ధికి విరాళం అందిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

శెట్టూరు, ఆగస్టు 20 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా శెట్టూరు మండలం ములకలేడు గ్రామ చెరువులకు గత రాత్రి కురిసిన వర్షాలకు నీళ్లు వచ్చాయని అయితే చెరువు తూము నుంచి నీళ్లు వృథాగా పోతూన్నయని గ్రామస్తులు తెలుపగా అక్కడికి వెళ్లి పరిశ్రీలించి నీళ్లు వృథా కాకుండా వెంటనే ఇసుక బస్తాలతో బండింగ్ వేయించి నీటిని ఆపాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సూచించారు. గ్రామస్తులతో కలసి టి తాగుతూ సామాన్యులను సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని త్వరగా పరిష్కరిస్తానని తెలిపారు. గ్రామంలో ఉన్న పాఠశాల అపరిశుభ్రంగా ఉందని ఎమ్మెల్యేకు ఉపాధ్యాయులు విన్నవించడం జరిగింది. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే 25వేలు రూపాయలు తక్షణ సహాయం చేసి పాఠశాలను పరిశుభ్రంగా ఉ ంచాలని పిల్లలకు సరైన విద్